# కర్నూలు । నంద్యాల వార్త

1 సెప్టెంబర్ , 2024 ఆదివారం పేజీలు 4


## అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే తేదేపా లక్ష్యం

**- ఇల్లూరుకొత్తపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా - మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

**బనగానపల్లెరూరల్, ఆగస్టు31, ప్రభాతవార్త:** తేదేపా ప్రభుత్వ హయాంలో అరు హైన పేదలకు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతిఒక్క సంక్షేమ పథకం వర్తించేలా పరిపాలన కొనసాగించడమే తేదేపా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా ఇల్లూరుకొత్తపేట గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మంత్రి గ్రామానికి చేరుకోగానే స్థానిక తేదేపా నాయకులు, కార ్యకర్తలు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తానే స్వయంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి దివ్యాంగులకు మరియు వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ తేదేపా ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా చేస్తామన్నారు. గడిచిన ఐదేళ్లల్లో వైకాపా ప్రభుత్వ హయాంలో కంటే మెరుగ్గా తేదేపా ప్రభుత్వం ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇల్లూరు కొత్తపేట గ్రామం తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చిందని ఈ గ్రామాన్ని దత్తత తీసుకుంటానని గతంలోనే ప్రకటించడం జరిగిందన్నారు. దీంతో గ్రామంలో నెలకొన్న పలు సమస్యలన్నింటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామన్నారు. అనంతరం రాష్ట్రంలో రాక్షస పాలన అంతమైందని తేదేపా ప్రభుత్వం ప్రజల వద్దకే సుభిక్షమైన పాలన తీసుకువచ్చిందని మంత్రి తెలియజేశారు. పింఛన్లను పొందిన లబ్దిదారులు ఒక



రోజు ముందుగానే ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తేదేపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బారీ వర్షాల నేపద్యంలో అప్రమత్తంగా ఉండాలి

**- రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూక్**

**నంద్యాల, అగస్టు 31, ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి బారీ వర్షాలు కురుస్తున్నాయని దీనితో ప్రజల కోసం అదికారులందరిఉ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ చెప్పారు. శనివారము అయన మాట్లాడుతూ బంగాళాకాతము ఏర్పడిన అల్పపీడనంతో అంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల నుండి భారీ ,అతి బారీ వర్షాలకు కురుస్తున్నాయని అక్కడక్కడ పిడుగులు కూడా పడే అవకాశము ఉందని చెప్పారు. దీనితో లోతట్టు ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు తీసుకోవాలని సూచి ంచారు. అదికారులు కూడా వారి కోసం నిత్యము అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే ప్రజలకు సూచనలు చేస్తు హెచ్చరికలు కూడా జారీ చేయాలని చెప్పారు. అవసరమైన సహాయ చర్యలకు ప్రభుత్వ సిబ్బంది సిద్దంగా ఉండాలని చెప్పారు. మ్యాన్‌హోల కరెంటు తీగుల తెగిపడే ప్రమాదాలు జరుగకుండా చూడాల్సి న బాద్యతు విద్యుత్ అదికారుల మీద ఉందన్నారు. వాగులు,వంకల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు ప్రమాదాల బారీన పడకుండా చూడాలని అదికారులకు తెలియజేశారు.



## వైకాపానేత గోదాములో.. అధికారుల తనిఖీలు..!

- : అనుమతులు లేకుండ బయో మందుల తయారీ
- : నకిలీ ఎరువులు తయారు చేస్తున్నట్లు అధికారుల గుర్తింపు
- : గోదాంకు సీజ్..అనుమానస్పద రసాయనాల నిల్వలు
- : సంచలనంగా మారిన నకిలీ ఎరువుల తయారీ



**ప్యాపిలి ఆగస్టు 31ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో ప్యాపిలి మండలం సంచలనాలకు నాందిగా నిలిచింది. ఇటీవల ప్యాపిలి కేంద్రంలో జరుగుతున్న పరిణామాలు, సంఘటనలు చర్చనీయాంశంగా మారాయి. ప్యాపిలి పట్టణంలో గోదాం వైకాపా నేతకు చెందిన గోదాంలో నకిలీ ఎరువులు, బయో మందులను తయారు చేస్తున్న విషయం వెలుగులోకి రావడం దుమారం రేపింది. పట్టణ సమీపంలో వెంగళాంపల్లె రహదారిలో పట్టణానికి చెందిన వైకాపా నేతకు చెందిన పరిశ్రమ గోదాంపై శనివారం మత్యశాఖ, వ్యవసాయశాఖ, పోలీసు అధికారులు దాడులు చేయడం సంచలనం సృష్టించింది. అధికారుల దాడులలో నకిలీ ఎరువులు, బయో మందుల తయారు చేస్తున్నట్లు గుర్తించారు. తీగలాగితే డొంక కదిలినట్లు వాహనాల తనిఖీలో భాగంగా ఆటోను తనిఖీ చేసిన సిఐ వెంకటరామిరెడ్డికి అనుమానస్పదమైన రసాయనాలు కనిపించడంతో విచారించగా వెంగళాంపల్లె రోడ్డులోని పరిశ్రమ ప్రాంగణంలో నకిలీ ఎరువులు, బయో మందులు తయారు చేస్తున్నారనే సమాచారం రావడంతో జిల్లా మత ్య శాఖ, వ్యవసాయాధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. దాడులలో గోదాంలో భారీగా నిల్వ చేసిన బయో స్టిమిలెంట్ అనే పదార్థాలను పసిగట్టిన అధికారులు స్వాదీనం చేసుకుని సీజ్ చేశారు. సంబంధిత గోదాం యజమానికి ఎటువంటి అనుమతులు లేవని అధికారులు వెల్లడించారు. పట్టణానికి చెందిన వైకాపా నాయకునికి చెందిన గోదాంలో బయో ఎరువుల ఉత్పతి ఎటువంటి అనుమతులు లేకుండ జరుగుతున్నట్లు తెలిసింది. కొందరు నాయకులు అదికారులకు సమాచారం ఇవ్వడం వల్లనే నకిలీ ఎరువులు, బయో



మందుల తయారీ బాగోతం బయటకు వచ్చినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. స్వాధీనం చేసుకున్న బయో స్టిమిలేంట్ రసాయనాన్ని పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపామని, సోమవారం నివేదిక వస్తుందని అధికారులు తెలిపారు. అనేక సంవత్స రాలుగా నకిలీ ఎరువులు, బయో మందులు తయారు చేస్తున ్నప్పటికి అధికారులకు తెలియక పోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వైకాపా నాయకుడే బయో ఎరువులను తయారు చేసి మద్యవర్తుల ద్వార మార్కెట్ చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్యాక్టరీని మద్యవర్తికి లీజ్‌కు ఇచ్చి నకిలీ ఎరువులు, బయో మందులను తయారు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైన నకిలీ ఎరువులు,బయో మందుల తయారీ వెనక ఉన్న పెద్దతలకాయలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## అవసరమైతే తప్ప ఎవరు బయటకు రావద్దు

**- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**



**నంద్యాల,ఆగష్టు 31,ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపథ్యంలో మరో మూడు రోజుల పాటు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా తెలిపారు. శిథిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టళ్ళు, పాఠశాల భవనాల కింద విద్యార్థులు ఎవరు ఉండకూడదని, మట్టిమిద్దెల కింద ఉన్న ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తడిసిన కరెంట్ స్థంబాల జాగ్రత్తగా ఉండాలని, నదీ పరివాహక ప్రాంతాలు,లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు కారణంగా తాగునీరు, ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు, ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, వాగులు వంకలు దాటవద్దని,పశులను కూడా దాటించవద్దని కలెక్టర్ తెలిపారుజ ఏమైన ఇబ్బందులు వస్తే కంట్రోల్ రూమ్ పోన్ నెంబర్లు, 08514-293903, 08514-293904 లకు తెలియచేయాలన్నారు.

## సీఎం పర్యటన రద్దు..

**: వర్షాభావ పరిస్థితులే కారణం**

**: పెన్షన్‌లు పంపిణీ చేసిన సెర్ప్ సీఈఓ జి.వీరపాండియన్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, ఆగస్టు 31, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన కార్యక్రమం రద్దయింది. వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలను పర్యవేక్షించేందుకు గాను



సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో ఉండిపోయారు. దీంతో కర్నూలు జిల్లా పర్యటన రద్దయింది. అయితే సీఎం వచ్చి పంపిణీ చేయాల్సి పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం యధావిధిగా జరిగింది. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సామాజిక భద్రత పెన్షన్లను సెర్ప్ సీఈఓ జి.వీరపాండియన్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందచేశారు. శనివారం ఓర్వకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద షేక్ సోకరాబి కి వృద్ధాప్య పెన్షన్, జలగరి రవణమ్మ కి 2లో

## రసాభాసగా.. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- వైసిపి పార్టీ కార్యాలయం గురించి వేసిన బ్యానర్లను తొలగించాలి
- వైసిపి కౌన్సిలర్లు డిమాండ్
- హాజరైన ఎమ్మెల్యే పార్ధసారథి,ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్



**ఆదోని అర్బన్,ఆగస్టు 31,ప్రభాతవార్త** పట్టణంలో శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శాంత అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్(కౌన్సిలర్ల) సమావేశం రసాభసాగా జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి,ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌లు హాజరయ్యారు. ముందుగా కౌన్సిల్ సమావేశానికి హాజరైన కౌన్సిలర్ల సమక్షంలో వైసిపి మహిళా సభ్యులందరు వారికి కేటాయించిన సీట్లలో కూర్చోకుండ కింద కూర్చొని నిరసన తెలుపుతూ వైసిపి పార్టీ కార్యాలయం గురించి తప్పుగా పట్టణంలో వివిధ ప్రాంతాల్లో బ్యానర్లు వేసి వైసిపి కార్యకర్తలు, నాయకుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారని దీనిని వెంటనే తొలగించకపోతే నిరాహార దీక్ష చేస్తామని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ వారు నిరసన తెలియజేశారు. ఇందుకు స్పందించిన మున్సిపల్ అధికారులు తప్పకుండ వాటిని మద్యాహ్నం లోపు తొలగిస్తామని తెలియజేయడంతో నిరసనను ఉపసంహరించుకున్నారు. అనంతరం కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ పనులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చైర్మన్ శాంతని నిలదీశారు. అలాగే వార్డుల్లో అధికారులు పర్యటించేటప్పుడు కౌన్సిలర్లకు కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదని ఇలా చేయడం వలన ప్రజల్లో చులకన అయిపోతున్నామని కొంతమంది వాదించారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ వ్యక్తిగత విమర్శలకు వెళ్లకుండ ఆదోని అభివృద్ధి బాటలో ముందుకు సాగేలా ప్రతిఒక్కరు సహకరించి ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. వార్డుల్లో ఏవైన సమస్యలుంటే అధికారులు వాటిని పరిగణలోకి తీసుకుని ఆ సమస్యను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఏ ఒక్కరో చేసేది కాదని అందరు కలిస్తేనే అభివృద్ధి సాధించగలమని దీనికి ప్రతిఒక్కరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కౌన్సిల్‌లో పెట్టిన అజెండాలలో ఆదోని అభివృద్ధి చెందే అంశాలను కూడా పెండింగ్‌లో పెట్టడం చాలా బాధాకరమని నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నీటి సమస్య,డ్రైనేజీ సమస్య,రోడ్డు సమస్యలు తీర్చాలని వీటికి ప్రతిఒక్కరు సహకరించాలని ఆయన తెలియజేశారు. అలాగే వైసిపి కార్యాలయం ఉన్న బిల్డింగ్ లేడీస్ హాస్టల్‌గా మార్చడం మంచిదని ఆయన సూచించారు. వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని అన్నిటిని పరిష్కరించే విధంగా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వేంపెంటలో అతిసారాతో వృద్ధురాలి మృతి విచారకరం : నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి**



**పాములపాడు, ఆగష్టు 31, ప్రభాతవార్త:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కూడ అప్రమత్తంగా ఉండాలని నంద్యాల ఎంపీ, లోక్‌సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం మండలంలోని వేంపెంట గ్రామంలోని అతిసారా బాధితులను ఎంపీ బైరెడ్డి శబరి పరామర్శించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వేంపెంట గ్రామంలో కలుషిత నీటి వల్లే అతిసారా ప్రబలిందని బోయ లక్ష్మీదేవి అనే వృద్దురాలు అతిసారా వ్యాధితో మృతిచెందడం విచారకరమని పేర్కొన్నారు. గ్రామంలో మరో 18 మంది వైద్యం తీసుకుంటున్నారని వారికి సచివాలయంలో ప్రత్యేక వైద్యశిబిరం ద్వారా వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎంపీటిసిలు, సర ్పంచ్‌లు, వార్డు మెంబర్లు కలిసి కట్టుగా గ్రామాల్లో తాగునీటి కలుషితం కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. నివాసాల మధ్య మురుగునీరు నిల్వ ఉండకుండా చేయాలని అధికారులకు ఆదేశించారు.



ప్రతి ఇంటి అవరణలో పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దోమలవల్లే డెంగ్యూ, మలేరియా విష జ్వరాలు వస్తాయని, కలుషిత నీటి వల్ల వాంతులు, విరేచనాలు కలుగుతాయని దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, శుద్దజలాలు మాత్రమే తాగాలని ఆమె ప్రజలకు సూచించారు. గ్రామాల్లో సమస్య వచ్చిన వెంటనే అధికారులకు సమాచారం అందించి వాటి పరిష్కారం కోసం సహకరించాలని చెప్పారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అతిసారా వ్యాధితో మృతిచెందిన బోయ లక్ష్మీదేవి కుటుంబాని ్ని ఎంపీ శబరి పరామర్శించి తన సొంత నిధులు రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందేలా కృషిచేస్తానని హామి ఇచా ్చరు. అనంతరం వేంపెంట ఎర్రగూడూరు గ్రామాల్లో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేశారు. పెన్షన్ అంటే గుర్తుకు వచ్చేది ఎన్‌టిఆర్ అని పెన్షన్లు పెంచి పేదల జీవితాల్లో సిఎం చంద్రబాబు వెలుగులు నింపాలని ఎంపీ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ దాసు, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడిఓ గోపికృష్ణ, సర్పంచ్ మాణిక్యమ్మ, టిడిపి నాయకులు మాజీ జడ్పీటిసి నాగేశ్వర్‌రావు, కురువ యల్లయ్య, కురువ రమేష్, శివానందరెడ్డి, బాలీశ్వర్‌రెడ్డి, వీరయ్య, మధుసూధన్ గౌడ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ బైక్‌ను ఢీ కొన్న ప్రమాదంలో.. ఇద్దరు దుర్మరణం



- మృతులు ఇద్దరు డోన్ పట్టణానికి చెందిన వారు...
- కర్నూలు నుంచి డోన్‌కు మోటరబైక్‌పై వెళ్తున్న వీరిని వెనుక నుంచి ఢీకొన్న లారీ..
- ఛిద్రమైన మృతదేహాలు,తల మొండెంలు విడివిడిగా రోడ్డుపై పడ్డాయి..
- అతివేగంతో లారీ నడుపడమా..? నిద్రమత్తులో లారీ నడుపడమా..? అధికారులే తేల్చాలి...

**వెల్దుర్తి, ఆగస్టు31, ప్రభాతవార్త** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డోన్ పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన





ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. వివరాలోకి వెళితే డోన్ పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన సొసైటీ మేనేజర్ క్రిష్ణ కుమారుడు జయకుమార్ ఉరఫ్ విజయకుమార్ సివిల్ ఇంజనీర్‌గా చదువుకొని ఆర్అండ్‌బి శాఖలో ప్రైవేట్ సర్వేయర్‌గా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతనికి భార్య ఒక కుమారుడు, ఒక కుమార్తె (చిన్నపిల్లలు) ఉన్నారు. అయితే అదే కాలనీకి చెందిన దేవిడ్‌పాల్‌కు వివాహాం కాలేదు ఇతను జయకుమార్‌కు సహాయకునిగా పనిచేసేవాడు. పని నిమిత్తం వీరిద్దరు ఏపి39జిఈ9306 అను నెంబర్ గల ద్విచక్రవాహనం మీద కర్నూలుకు వెళ్లి తిరిగి స్వస్థలమైన డోన్‌కు బయలుదేరగా మదార్‌పురం దాటాక డోన్ వైపున జాతీయరహదారిలో కొత్త హెచ్‌పి పెట్రోల్‌బంక్ దగ్గర వీరి బైక్‌ను వెనుక నుంచి ఆర్‌జె11జిసి4981అను నెంబర్ గల లారీ అతివేగంతో బైక్‌ను ఢీకొట్టగా లారీ ముందు భాగంలో బైక్ ఇరుక్కొని పోగా చాలా దూరం వరకు లాక్కెళ్లింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న జయకుమార్(45), దేవిడ్‌పాల్(52)లు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తల మొండెంలు విరిగి విడివిడిగా రోడ్డుపై పడ్డా ్యి. వీరి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. అతివేగంతో లారీ నడుపడమా లేక నిద్రమత్తులో లారీ డ్రైవర్ లారీ నడిపాడో అధికారులే తేల్చాలి. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. ఈ ప్రమాదం తెలిసిన వెంటనే వెల్దుర్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందరితో మంచిగా మసలుకొనే వీరిరువురు డోన్ పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన వారు కావడంతో ఆ కాలనీలో విషాదఛాయలు అలముకున్నాయి. వీరి కుటుంబసభ్యులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## జోరువానలో పింఛన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త:** ఎడతెరిపిలేకుండా కురుస్తున్న జోరువానలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్య అల్లూరులో ఉదయం ఆరు గంటలకే ఎన్.టి.ఆర్.భరోసా పించన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ. శోభారాణి, పంచాయితీ కార్యదర్శిలు, వి.ఆర్.ఓ.లు, నాయకులు పాల్గొన్నారు. అలాగే అన్ని గ్రామాలలో సచివాలయ సిబ్బంది, నాయకులు ఇంటింటికి తిరిగి పంపిణి చేశారు. 1వ తేదీ సెలవు కావడంతో 31వ తేదే ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించడంతో పట్టణంలోని అన్ని సచివాలయల పరిధిలో లబ్దిదారులకు పించన్లను ఆరవ వార్డులో కౌన్సిలర్ దేశెట్టి సుమలత, వి.ఆర్.ఓ.శ్రీనువాసులు అందజేశారు.

## అప్పుల బాదతాళలేక కౌలు రైతు అత్మహత్య

**కోవెలకుంట్ల, అగస్టు 31, ప్రభాతవార్త** వ్యసాయమనే జూదము చేసి చేసిన అప్పులను తీర్చుకోలేక ఏకంగా పురుగుల మందు తాగు కౌలు రైతు అత ్మహత్య చేసుకున్న సంఘటన కలుగొట్ల గ్రామంలో చోటు చేసుకుంది. మృతుడి బార్య లక్ష్మిదేవి తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల మండలంలోని కలుగొట్ల గ్రామానికి చెందిన రామనాయుడు, లక్ష్మిదేవి దంపతులు నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు రామనాయడు రెండు సంవత్సరాల నుండి గ్రామంలో పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయమనే జూదము చేస్తున్న జీవనము సాగిస్తున్నాడు. మొత ్తం 10ఎకరాలను కౌలుకు సాగే చేసేవాడు అందులో 5ఎకరాలు మిరిప, మరో5 ఎకరాఉల వరి పంటను సాగు చేసేవాడు ఈ పరంపరలో పంటలు సరిగా పండక పెట్టిన పెట్టుబడులు చేతికి రాక పోవడముతో అప్పల పాలు అయ్యాడు. పంటలకు పెట్టినన పెటుబబిలో మెత్తంరూ 18లక్షలు అప్ప అయచింది. ఈ అప్పులను ఎలా తీర్చాలనే మనస్థాపము చెంది ఈనెల 29వ తేదిన పురుగుల మందు తాగి అత ్మహత్య యత్నము చేశాడు. దీనికి అతనిని హుటా హుటిన నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా 30వ తేది రాత్రి 11.30నిమిషాలకు మృతి చెందాడు. బార్య లక్ష్మిదేవి ఇచ్చిన పిర్యాదులో రేవనూరు పోలీసులు కేసు నమోదు చేశారు.



## సిఎం ఆదేశాలు బేఖాతరు..!

**- గుడి,గోపురాల దగ్గరే పింఛన్లు పంపిణీ**



**మద్దికెర,ఆగస్టు 31,ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్క పింఛన్‌దారునికి ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించినప్పటికీ సిఎం ఆదేశాలను బేఖాతరు చేశారు. వివరాల్లోకి వెళితే మద్దికెర మండల కేంద్రంలో శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వివిధ అధికారులు నిమగ్నమయ్యారు. అయితే కొందరు అధికారులు పెన్షన్‌దారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయగా మరి కొంతమంది అధికారులు గుడి,బడి,గ్రామంలో కట్టలు చూసుకుని అక్కడకు పింఛన్‌దారులను పిలిపించుకుని పంపిణీ చేయడం జరిగింది. గత రెండు నెలల నుండి ఇంటి వద్దకు పింఛన్ రావడం లేదని ఇక్కడికి వచ్చి పింఛన్ తీసుకుంటున్నామని పెన్షన్‌దారులు వాపోయారు. ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయని అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పెన్షన్‌దారులు కోరారు.

# మనకు హనుమంతుని బలం అవసరం...

**- హనుమంతుని విగ్రహ ప్రతిష్టకై భూమిపూజ - హాజరైన ఎమ్మెల్యే గిత్త జయసూర్య**





**మిడుతూరు, ఆగస్టు31, ప్రభాతవార్త:** మన గ్రామానికి, మనకు హనుమంతుని బలం అవసరమని అప్పుడే అన్ని కార్యాలు శుభప్రదంగా జరుగుతాయని ఆధ్యాత్మికవేత్త మల్లికార్జునశర్మ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మిడుతూరు గ్రామ ప్రజల ఆకాంక్ష, కోరిక నెరవేరే దానికి మొదటి అడుగు పడింది. మిడుతూరు గ్రామ ముఖద్వారం నాలుగు రహదారుల కూడలి వద్ద శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారిమఠం వద్ద హనుమంతుని విగ్రహ ప్రతిష్టకు మల్లికార్జునశర్మ, టీడీపీ నాయకులు కాత్తా రామచంద్రారెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ కాత్తా రమేష్‌రెడ్డి, బన్నూరు నాగిరెడ్డిలు వేదమంత్రోచ్ఛరణలతో, చిరుజల్లుల మధ్య హనుమంతుని విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జునశర్మ మాట్లాడుతూ గ్రామస్తులంతా ఏకమై హనుమంతుని విగ్రహ ప్రతిష్టకు సంకల్పించడం శుభపరిణామం మన్నారు. చారిత్రాత్మక దేవాలయం, 108వ తిరుమలలో ఒక తిరుమలగా గుర్తింపు పొందిన శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఏపాలయ రాజగోపురం నిర్మాణం పూర్తి అయ్యింది. అదే సంకల్పంతో హనుమంతుడు విగ్రహ రూపంలో గ్రామానికి రావడం మనందరికి శుభ సూచకమ న్నారు. గ్రామానికి ముఖద్వారంలో హనుమంతుని దర్శించుకుని పొలాలకు, శుభకార్యాలకు, ఎక్కడికి వెళ్లినా ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులు పూర్తి అవుతాయన్నారు. అంతేగాకుండా హనుమాన్ చాలీసా ప్రతిఒక్కరూ చదివి చదివించాలన్నారు. అంతేగాకుండా శ్రీరామచంద్రమూర్తి హనుమంతుని మాత్రమే ఆలింగనం చేసుకున్నాడని, అంతటి భాగ్యవంతుడు హనుమంతుడని అలాంటి పుణ్యాత్ముని విగ్రహ ప్రతిష్ట మన అందరికి ఎంతో బలమన్నారు. అదే సమయంలో పూజా కార్యక్రమం జరుగుతుండగా నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొని, శ్రీ పోతులూరి వీరబ్రహంగారి మఠంలో హారతి తీసుకున్నారు. హనుమంతుని గురువు సూర్య భగవానుడని అనుకోకుండా జయసూర్య నామధేయమున్న ఎమ్మెల్యే పూజా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాత్తా రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు కాత్తా రామ చంద్రారెడ్డి, బన్నూరు నాగిరెడ్డి, కాత్తా విష్ణువర్ధన్‌రెడ్డి, భూమా కృష్ణమోహన్ , హిందూ యువ ప్రవాహక్ నరేష్, హిందూ సమరస సేవా కార్యకర్త రామమోహన్, దొంతు కృష్ణమూర్తి, సత్యమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే దేవరగట్టుకు రాక

**ఆలూరు,ఆగస్టు 31,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే విరుపాక్షి నేడు దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వస్తున్నట్టు హొళగుంద వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైకాపా సీనియర్ నాయకులు,మండల కన్వీనర్లు,మండల జడ్పీటీసీలు,ఎంపిపి,వైస్ ఎంపిపి,కోఆప్షన్‌మెంబర్లు,జెసిఎస్ కన్వీనర్లు,ఎంపిటిసిలు,సొసైటీ చైర్మన్లు,సర్పంచ్‌లు,సచివాలయ కన్వీనర్లు,బూత్ కమిటీ మెంబర్లు,వార్డుమెంబర్లు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన ఎన్‌డిఏ నాయకులు

**దేవనకొండ,ఆగస్టు 31,ప్రభాతవార్త**

మండలంలోని తెర్నేకల్,దేవనకొండ గ్రామాల్లో శనివారం ఆలూరు జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప,మండల జనసేన వీరమహిళ సరోజమ్మ,మాజీ ఎంపిటిసి,టిడిపి నాయకులు ఆకుల వీరేష్‌లు సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు అందచేశారు. గ్రామ సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లు పక్కా ప్రణాళికలతో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడిగింజల రంగన్న,మలకన్న,జనసైనికులు రిటైర్డ్ హెచ్‌ఎం ఉచ్చీరప్ప,జగదీష్,మక్బుల్,వడ్డే గోవిందు,నాగరాజు,తేజ,నరేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన రద్దు..

**(మొదటి పేజీ తరువాయి ) :** వికలాంగ పెన్షన్, జల్ల మాధవి కి వితంతువు పెన్షన్, చెట్ల రాజు కి డప్పు కళాకారుల పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి సెర్ప్ సీఈఓ జి.వీరపాండియన్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం ఎంఎల్ఏ గౌరు చరిత అందజేశారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ వర్షాభావం వల్ల పెన్షన్ తీసుకోవడానికి రాలేని వారి కోసం 2, 3 రోజుల పాటు పెన్షన్ పంపిణీ చేయమని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను ఉ.6.గంలకే ప్రారంభించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం వరకు జిల్లాలో 90 శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, సాయంత్రం నాటికి మిగిలిన లబ్ధిదారులకు కూడా పంపిణీ చేసి వంద శాతం పంపిణీ పూర్తి చేస్తామన్నారు.

భారీ వర్షాలు కురవడం వల్ల జిల్లాలో ముఖ్యమంత్రి కార్యక్రమం రద్దు చేసి వెంటనే అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ రోజు ఓర్వకల్లు గ్రామంలో కూడా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో పెన్షన్ అందించి వంద శాతం పూర్తి చేసేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 2 లక్షల 43 వేల 337 వివిధ రకాల పెన్షన్ లబ్దిదారులకు రూ.103.54 కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ దారులకు ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని, అయితే ఈ నెల 1వ తేది ఆదివారం రావడం వల్ల దేశంలో ఎక్కడ లేని విధంగా 31వ తేది పూర్తి స్థాయిలో పెన్షన్ అందజేసేందుకు చర్యలు తీసుకోవడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. వాతావరణం అనుకూలించక ఓర్వకల్లు గ్రామానికి మార్చడం జరిగిందని అయినప్పటికీ రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ విషయం పట్ల లబ్ధిదారులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని లబ్ధిదారులు ఇంటి వద్దకే నేరుగా సిబ్బంది పెన్షన్ అందజేయడం జరుగుతుందని ఇప్పటి వరకు 90 శాతం వరకు పెన్షన్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. అనంతరం ఓర్వకల్లు గ్రామంలో ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మి ఐక్య సంఘం నిర్వహిస్తున్న బాల భారతి పాఠశాలను సెర్ప్ సిఈఓ జి.వీరపాండియన్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పరిశీలించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# వినాయక మండపాలకు తప్పనిసరిగ్గా పోలీసుల అనుమతి తీసుకోవాలి

**: పోలీసు సబ్ డివిజన్ అధికారి రామాంజి నాయక్**



**ఆత్మకూరు, ఆగస్టు31, ప్రభాతవార్త:** వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పని సరిగ్గా కమిటి బృందం తీసుకోవాలని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి రామాంజినాయక్ పేర్కొన్నారు. పోలీసు నిబంధనలు తప్పని సరిగ్గా వినాయక మండపాల దగ్గర పాటించాలని సూచించారు. శనివారం డిఎస్పీ కార్యాలయంలో విలేకరులతో ప్రత్యేకించి మాట్లాడారు.. వినాయక పండుగను పురస్కరించుకునే భక్తాదులు తప్పని సరిగ్గా అధికారుల అనుమతులతో ముందుకు వెళ్లాలని వివరించారు. ప్రజల కోసం ప్రత్యేకంగా సింగిల్ విండో క్లియరెన్సు విదానం పోలీసుశాఖ తీసుకొని వచ్చిందన్నారు. అగ్నిమాపక, పురపాలక, విద్యుత్‌శాఖ, పోలీసుశాఖ అధికారుల నుంచి ఎన్‌ఓసి పత్రం తీసుకుంటేనే అనుమతి ఉంటుందని వివరించారు. ప్రతి వినాయక మండపం దగ్గర సమయపాలన పాటించాలన్నారు. రాత్రివేళ సమయంలో మైక్ శబ్దాలు, డిజె శబ్దాలతో ప్రజలను ఇబ్బంది కరంగా గురి చేస్తే తప్పని సరిగ్గా ఆ కమిటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తితో ఉత్సహంగా వినాయక పండుగను పురష్కరించుకునే విదంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక విగ్రహాల దగ్గర కమిటి వారు తమ వివరాలను ఆయా పోలీసు స్టేషన్‌లలో ఎస్‌ఐలకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా వినాయక పండుగ ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. పోలీసులు ఇచ్చిన 12 అంశాలను తప్పనిసరిగ్గా పాటించాలని వివరించారు. ఆత్మకూరు సబ్ డివిజన్ మొత్తంలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందని, ఉల్లంఘన చేసిన వారిపై సెక్షన్ 32 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక మండపాల దగ్గర తప్పని సరిగ్గా పోలీసుల అనుమతి తీసుకోని వేడుకలను నిర్వహించాలన్నారు. శాంతి భద్రలకు మతపరమైన సంఘటనలు తలెత్తకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఉత్సవ విగ్రహాలను రోడ్డుకు అంతరాయం లేకుండా ట్రాపిక్ లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం 6నుంచి రాత్రి 10వరకు వినాయక మండపాల వద్ద అధిక శబ్దం చేసే స్పీకర్‌లను ఉపయోగించరాదని తెలిపారు. ఉత్సవకమిటి సభ్యులు మండపాల వద్ద క్యూవ్‌లైనులను పాటించాలన్నారు. భద్రత కమిటి సభ్యులు రాత్రులు మండపాల వద్ద ఉండాలన్నారు. వినాయక నిమజ్జనం చేసే సమయాలను రూట్ మ్యాపులను ముందుగానే పోలీసుల దృష్టికి తీసుకోరావాలన్నారు. ద్విచక్ర వాహనాలకు మండపాల దగ్గర ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. మండపాల ముందే విద్యుత్ అలంకరణ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏవైన సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకోని రావాలని సూచించారు. ముఖ్యంగా వినాయక ఉత్సవాల ప్రశాంత వాతవరణంలో జరుపుకునే విదంగా ముందుకు వెళ్లాలని వివరించారు.

# భక్తులతో కిటకిటలాడిన కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవస్థానం

**దేవనకొండ,ఆగస్టు 31,ప్రభాతవార్త :** శ్రావణమాసం చివరి శనివారం కావడంతో కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టు నందు వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. అశేష భక్తజనసంద్రోహం మద్య కౌలుట్ల చెన్నకేశవ స్వామికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆర్ హనుమంతరెడ్డి ఆద్వర్యంలో అన్నదానం చేశారు. అనంతరం అమ్మవారికి పల్లకి సేవ ఎదురు మంటపం వరకు చేశారు. భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కుబడి చెల్లించుకున్నారు. రాత్రి పి కోటకొండ భజన బృందం చేసిన భజన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్ వెంకటేశ్వరరెడ్డి,పెద్దలు హనుమంతరెడ్డి,కోలంట్ల కృష్ణమూర్తి, జయన్న,పూజారులు పులికొండస్వామి,ఆలయ ఉద్యోగులు సురేష్,రాజులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి**
**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్**

**ఆలూరు రూరల్, ఆగస్టు31, ప్రభాతవార్త:** ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో వేదవతి దిగువ ప్రాంతంలో ఉన్న గూళ్యం, అమృతాపురం, బన్నూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే అధికారులు కూడా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. అవసరమైన సహాయక చర్యలకు ప్రభుత్వ సిబ్బంది సిద్దంగా ఉండాలని ఆయన తెలియజేశారు. మ్యాన్‌హోల్ ప్రమాదాలు జరగకుండా, కరెంట్ తీగలు తెగిపడకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. మొలగవెల్లి రూట్‌లో మరియు గుంతకల్ రూట్‌లో వాగులు, వంకలు వద్ద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆయన సూచించారు.

# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన స్పెషలాఫీసర్ శ్రీనివాసుల యాదవ్

**కొలిమిగుండ్ల, ఆగస్టు31, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను శనివారం పింఛన్ల పంపిణీ స్పెషలాఫీసర్ శ్రీనివాసుల యాదవ్ సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొలిమిగుండ్ల మండలంలో పింఛన్ల పంపిణీ సరళిని పరిశీలించిన అనంతరం ఆయన కస్తూర్బా పాఠశాలకు వెళ్లి పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో మాట్లాడి వారికి అందిస్తున్న భోజనం మెనూ, మౌలిక సదుపాయాలు తదితర వాటి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఎంపిడివో ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటి సంఘాల ఎన్నికలకు కూటమి నేతల కసరత్తు

**- వర్గ పోరుతో .. రసవత్తరంగా మారనున్న ఎన్నికలు..! - కానరాని వైసీపీ కదలికలు ..!!**

**కోడుమూరు,ఆగస్టు 31, ప్రభాతవార్త :** మూడు వారాల్లోగా సాగు నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఈ ఎన్నిక కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని కూడా నీటి పారుదల ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. దీంతో అన్ని రాజకీయ పార్టీల నేతలు సాగు నీటి సంఘాల ఎన్నికలపై దృష్టి సారించారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సాగు నీటి సంఘాల అధ్యక్ష,కార్యవర్గ నియామకాలను 2020లో రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి సాగు నీటి వనరులు,నీటి విడుదల కార్యక్రమాలన్నీ అధికారుల నిర్వహణలతో సాగాయి. దీంతో గత ఐదేళ్ల నుంచి సాగు నీటి పారుదల, సాగు నీటి వనరుల అభివృద్ధి కార్యక్రమాలన్నీ నిల్చిపోవడంతో రైతుల ప్రయోజనాలన్నీ నిల్చిపోయ్యాయి. అందుకే ప్రస్తుత కూటమి ప్రభుతం రద్దు చేసిన సాగు నీటి సంఘాలకు మళ్లీ జీవం పోసే ఆలోచనతో పాలక ప్రభుత్వం ముందుకు రావడంతో రైతులంతా హర్షిస్తున్నారు. దీంతో సాగు నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియలను మూడు వారాలల్లోగా పూర్తి చేయాలనే దిశగా ప్రభుత్వం వేగవంతం చేయడంతో కోడుమూరు నియోజకవర్గంలో సాగు నీటి సంఘాల ఎన్నికల సందడి మొదలైంది. గత ఐదేళ్లుగా నిల్చి పోయిన ఈ ప్రక్రియను కూటమి ప్రభుత్వం కొనసాగించేందుకు ముందుకు రావడంతో ఆయా గ్రామాల్లో రైతు సోదరులంతా ఎన్నికలపై హడావిడి చేస్తున్నారు. కూటమిలోని పార్టీలకు చెందిన నాయకులు సాగు నీటి సంఘాల స్థానాలను ఆశించే నాయకులు అంతా నియోజకవర్గ స్థాయి నేతలతో మంతనాలు సాగిస్తున్నట్లు తెలిసింది. అయితే ఇక్కడ ఉన్న వర్గ పోరు రాజకీయాలతో సాగు నీటి సంఘాలకు జరిగే ఎన్నికలు పోటీ రసవత్తరంగా మారే అవకాశాలు ఉన్నాయి. రెండు వర్గాల మధ్య ఉన్న రాజకీయపోరు వల్ల అన్ని చోట్ల పోటీ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కోడుమూరు నియోజకవర్గంలో తుంగభద్ర దిగువ కాలువ సబ్‌డివిజన్,గాజులదిన్నె ప్రాజెక్టు సబ్‌డివజన్‌ల కింద దాదాపు రెండు సబ్‌డివిజన్లలల్లో 50వేల ఎకరాలల్లో నీటి పారుదల సౌకర్యాలు ఉన్నాయి. రెండు సబ్‌డివిజన్ల కింద ఉన్న సాగు నీటి సంఘాలన్నీ కైవసం చేసుకోవాలనే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేసే దిశగా పావులు కదుపుతోంది. కాగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు కోడుమూరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీ కదలికలు కానరావడం లేదు. ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న వైసీపీ సాగు నీటి సంఘాల ఎన్నికలల్లో కూటమి పార్టీలకు ధీటుగా ఎదుర్కొంటుందా లేదా అనే విషయాలపై త్వరలో జరిగే సాగు నీటి సంఘాల ఎన్నికల వరకూ వేచి ఉండాల్సేందే...

# విద్యార్థుల ఉపాధ్యాయతను పెంచడమే లక్ష్యం

**ఆదోని అర్బన్,ఆగస్టు 31,ప్రభాతవార్త**

విద్యార్థుల ఉపాధ్యాయతను పెంచడమే ఉపస్కిల్లింగ్ మరియు లైవ్ ప్రాజెక్టు కార్యక్రమం లక్ష్యమని ఆర్ట్స్ కళాశాల అధికారి విట్టా సతీష్ కుమార్,కార్యదర్శి, కరస్పాండెంట్ సిఏబి దైవదీనంరెడ్డి,ప్రిన్సిపల్ మురళీమోహన్‌లు అన్నారు. శనివారం ఆర్ట్స్ కళాశాలలో 6వ సెమిస్టర్ 2023-24బ్యాచ్‌లోని 471మంది విద్యార్థులు 11స్ట్రీమ్‌లలో విజయవంతంగా ఉపస్కిల్ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 6వ సెమిస్టర్ లైవ్ ప్రాజెక్టులో భాగంగా నిర్వహించబడిందని తెలిపారు. ఇది డిగ్రీ సర్టిఫికెట్ కేటాయింపులో ముఖ్యమైన అర్హత అని ఇది ఏపిస్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌తో కలిసి నిర్వహించబడిందన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం విద్యార్థుల ఉపాధ్యాయతను పెంచడమేనన్నారు. టెక్-మార్క్ ఉత్తమ ప్రతిభావంతమైన విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించే దిశగా ముందడుగు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# డివిజన్‌లోని ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఆదోని,ఆగస్టు 31,ప్రభాతవార్త**

డివిజన్ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్(ఇంచార్జ) సి విశ్వనాథ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకమైన కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 8333989012కు కాల్ చేసి సమస్య చెప్పవచ్చని విజ్ఞప్తి చేశారు. డివిజన్‌లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రెవెన్యూ,విద్యుత్,గ్రామీణ నీటి సరఫరా,మున్సిపల్,రహదారులు,భవనాలు తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో,గ్రామ స్థాయిలో ఉండే విఆర్‌ఏ,విఆర్‌ఓ,పంచాయతీ కార్యదర్శిలు అందుబాటులో ఉండి అవసరమైన సమయంలో తగిన సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్‌లు గ్రామాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. వాగులు,వంకల వద్ద ప్రజలు ప్రమాదాల బారిన పడకుండ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**అవుకు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని ఎస్‌ఆర్‌బిసి డివిజన్ పరిధిలో సబ్ డివిజన్-1లో పనిచేస్తున్న ఏఈ చల్లా శిఖామణి శనివారం పదవీ విరమణ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ చేయడం తప్పనిసరి అని ఈఈ సురేష్‌బాబు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఎస్ఈ చెంగయ్య కుమార్ హాజరయ్యారు. పదవీ విరమణ చేస్తున్న శిఖామణి మరియు ఆయన భార్యను సిబ్బంది పూలమాలలతో, శాలువలతో ఘనంగా సన్మానించారు. డిఈ కొండన్న,బాబ్జీ,హెచ్‌డి శ్రీనివాసులు, సూపరింటెండెంట్ బజారప్ప, ఏటిఎంలు చంద్రశేఖర్, హరిబాబు, ఈసిలు రామాంజనేయులు, రాంబాబు, సీనియర్ అసిస్టెంట్‌లు భూపాల్‌రెడ్డి, శ్రీరాములు, నాగేష్, గంపుల వెంకటేశ్వర్లు, నరసప్ప, అమర్ బాబు మరియు స్నేహితులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ఎస్‌ఐగా ఎం కేశవ బాధ్యతలు

**కొత్తపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలి ఎస్‌ఐగా ఎం కేశవ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నంద్యాల విఆర్ నుంచి కొత్తపల్లి మండలానికి బదిలీల్లో భాగంగా వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. గ్రామాలలోని ప్రజలు ఎవ్వరు అల్లర్లకు, గొడవలకు, ఘర్షణలకు పోకుండా అందరు కలిసి మెలసి ఉండాలని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఏవరైనా అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లను అందిస్తాం

**- ముమ్మరంగా పింఛన్ల పంపిణీ**



**కౌతాళంరూరల్, ఆగస్టు31, ప్రభాతవార ;** అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లను అందిస్తామని, దేశ చరిత్రలోనే ఒకరోజు ముందుగానే ఆంధ్ర రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలుగు యువత నాయకులు సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం వారు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడంతో 31వ తేదీన శనివారం రోజునే పింఛన్ల పంపిణీ చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరిగిందనా న్నరు. ప్రజలు పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. ఇప్పటివరకు మండలంలో 95 శాతానికి పైగా పింఛన్ల పంపిణీ పూర్తి అయ్యిందన్నారు. సోమవారం రోజున మిగిన అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లను అందిస్తామనన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

**- కృష్ణుడి ప్రతిమకు పల్లకీ సేవ**



**కోవెలకుంట్ల,అగస్టు 31,ప్రభాతవార్త :** కృష్ణాష్టమి సందర్భముగా పట్టణంలో నెలకొల్పిన శ్రీకృష్ణుడి ప్రతిమకు శనివారము పల్లకీ సేవ చేయడము కృష్ణాష్టమి వేడుకలు ముగివాయని త్రైతాసిద్ధాంత ప్రబోదానంద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కోవెలకుంట్ల అద్యక్షులు డాక్టరు జనార్ధన్ చెప్పారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదిన శ్రీకృష్ణాష్టమి సందర్భముగా స్థానిక జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి ఇంటి వద్ద శ్రీకృష్ణని ప్రతిమను ప్రతిష్టించి అరు రోజుల పాటు నిత్యము పూజలు చేశామన్నారు. శనివారములో పూజ.లు ముగియడముతో పల్లకీ సేవను ఏర్పాట్లు చేసి ఊరంతా ఊరేగించామనా న్నరు. అనంతము ప్రతిష్టించినే చోటనే ప్రతిమను దించడము జరగిందిని చెప్పారు.

# ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైంది

**- జనార్దన్ గౌడ్ కృషి అభినందనీయం - ఎంఈవో సోమశేఖర్**

**బేతంచెర్ల, ఆగస్టు31, ప్రభాతవార్త:** సమాజంలో అత్యంత పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని విద్యాశాఖలో ఎంఈవో-2గా జనార్దన్ గౌడ్ అందించిన సేవలు అభినందనీయమని ఎంఈవో-1 సోమశేఖర్, తెలుగుదేశం నాయకురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, బుగ్గన ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. శనివారం జనార్దన్‌గౌడ్ పదవీ విరమణ సందర్భంగా స్థానిక కన్యకాపరమేశ్వరిదేవి ఆలయం నందు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు జనార్దన్‌గౌడ్ ఎంఈవోగా అందించిన సేవలను అభినందించారు. అనంతరం జనార్దన్‌గౌడ్ ఆయన సతీమణిని దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అపుస్మా కార్యవర్గం, మండలంలోని ఉపాధ్యాయులు, పలువురు పట్టణ ప్రముఖులు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకోని వర్షం

**- జోరు వానలో విజయవంతంగా పింఛన్లు పంపిణీ**
**- తెదేపా జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాలం ఉచ్చీరప్ప**

**పత్తికొండ,ఆగస్టు 31,ప్రభాతవార్త**

పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని వర్షం అడ్డుకోలేదని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాలం ఉచ్చీరప్ప అన్నారు. శనివారం పట్టణంలోని 15వ వార్డు కల్లుపెంట వీధిలో ఉదయం 6గంటలకే టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాలం ఉచ్చీరప్ప బిఎల్‌ఓ రాజుతో కలిసి పెన్షన్‌దారుల ఇంటింటికి వెళ్లి పించన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపాలం ఉచ్చీరప్ప మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒకరోజు ముందుగానే పించన్ పంపిణీ కార్యక్రమానికి ఆదేశాలు ఇవ్వడంతో విజయవంతంగా 95శాతం పించన్లు పంపిణీ చేశామని తెలిపారు. రెండ్రోజుల నుంచి జోరుగా వర్షం కురుస్తూనే ఉందని ఆగని వర్షంలో కూడా పించన్‌దారులకు ఒకరోజు ముందుగానే పించన్లు పంపిణీ చేయడం విశేషయమన్నారు. తెదేపాపై దుమ్మెత్తిపోసిన అవినీతిపరులు,అక్రమదారులు విచ్చలవిడిగా చేసిన ఆరోపణలను తిప్పికొట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఇకపై సైకో చేష్టలు సైకో ఆలోచనలు చంద్రబాబు ముందు చెల్లవని చెప్పారు.

# వానలు .. కురిసినా ... కొనసాగించిన ఫింఛన్ల పంపిణీ

**కోడుమూరు,ఆగస్టు 31, ప్రభాతవార్త :** ఒక వైపు జోరు వానలు .. మరోవైపు ... ఫింఛన్ల పంపిణీకి తెల్లారగానే ఫింఛన్లను అందించేందుకు గ్రామాలకు అధికారుల బృందంతో తెలుగు తమ్ముళ్లు ముందు మూడవ విడత ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీ కార్యక్రమానికి తరలొచ్చారు. ఉదయాన్నే కోడుమూరు మండలంలోని ఆయా గ్రామ సచివాలయ అధికారులు,విఆర్వోలు,తెలుగుతుమ్ముళ్లు సైతం ఫింఛన్ దారులకు ఫింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడంతో అన్ని చోట్ల సందడి చేశారు. ప్రతి నెల 1వ తేదిన చేపట్టే ఈ కార్యక్రమాన్ని 1వ తేదిన ఆదివారం కావడంతో ఫింఛన్ల దారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఒక రోజు ముందే ఫింఛన్ల పంపిణీ చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు శనివారం కోడుమూరులో ఫింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి నియోజకవర్గంలోని దిన్నెదేవరపాడు గ్రామంలో ఫింఛన్ల కార్యక్రమాన్ని నిర్వహించగా, అలాగే కోడుమూరు నియోజకవర్గ స్థాయి నాయకులతో పాటు గ్రామ స్థాయి క్యాడర్ అంతా సాయంత్రంల్లోగానే ఈ కార్యక్రమాన్ని 90 శాతం మేరకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు,విఆర్వోలు ఎల్లప్ప,నారాయణ, బీరప్ప,టీడీపీ శ్రేణులు గోపాల్‌నాయుడు,బలరామ్,బడెస్సా గౌడ్,గోరంట్ల తిరుమల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**- 20 లీటర్ల నాటుసారా స్వాధీనం**

**బనగానపల్లె, ఆగస్టు31, ప్రభాతవార్త:** నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన వ్యక్తి నాటుసారా విక్రయిస్తుండగా అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ బి.టి.వెంకటసుబ్బయ్య శనివారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన దేవర సుబ్బారావు అనే వ్యక్తి నాటుసారా విక్రయిస్తుండగా సమాచారం మేరకు దాడిచేసి అతని వద్ద నుండి 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అతన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టి మాది-గడ్డం



**కోవెలకుంట్ల, అగస్టు 31,ప్రభాతవార్త :** ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టి మా తెలుగు దేశం పార్టి మా నాయకుడు చంకదబాబునాయుడని రాష్ట్ర పార్టి కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి అన్నారు. శనివారము యన్‌టిఅర్ భరోసా పించనులను కోవెలకుంట్లలో శనివారము ఉదయం 6గంటలకే పంపినీ చేశారు. ఈసందర్భముగా మా నాయకుడు ప్రజల మనిసి అని ఏదైతే ప్రజలకు చెబుతాడో దానిని ఎన్ని అవాంతరాలు ఎదురైన ఖచ్చితముగా అమలు చేసి తీరుతాడని చెపా ్పరున. పించనులు ప్రతి నెల 1వ తేదిన రూ 4000అందిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఈనెలలో ఒక రోజులు ముందుగనే పంపినీ చేశారని చెప్పారు.

# మంచి మార్గానికి దగ్గరి దారి భక్తి - బ్రహ్మానందాచారి

**బనగానపల్లె, ఆగస్టు31, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో స్థానిక రామాలయం నందు పూజారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తి భావన పై కృషి చేస్తున్న బాలహనుమంతు, కె.ఇ.వెంకటసుబ్బయ్య గౌడ్‌లకు శనివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్య క్షులు బ్రహ్మానందాచారి మాట్లాడుతూ మంచి మార్గానికి దగ్గరి దారి భక్తి అని, తమ ఇష్టదైవానికి రోజు ఒక గంటైనా సమయం కేటాయించాలని, భక్తి ద్వారానే అన్నింటిని జయించవచ్చునని ఆయన అన్నారు. అనంతరం బాలహనుమంతు, వెంకటసుబ్బయ్య గౌడ్‌లను పూజారి శ్రీనివాసులు, రాఘవయ్యలు సన్మానించారు. అనంతపురం పూజారి పార్థసారథి జ్ఞాపకార్థం అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలుకూరు గ్రామానికి చెందిన వివిధ భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఒకరోజు ముందుగానే అవ్వ,తాతలకు పెన్షన్

**- సిఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : ఆలూరు టిడిపి మండల కన్వీనర్**

**ఆలూరు,ఆగస్టు 31,ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆలూరు టిడిపి మండల కన్వీనర్ అశోక్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెదేపా మండల కన్వీనర్ అశోక్ యాదవ్,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రామ్‌నాథ్‌యాదవ్‌లు మాట్లాడుతూ సెప్టెంబరు 1వ తేదీ ఆదివారం కావడంతో అవ్వ,తాతలకు పెన్షన్ శనివారం ఒకరోజు ముందుగానే సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ పంపిణీ చేపట్టామన్నారు. సిఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకొ క్కటిగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నాం న్నారు. ప్రధాని మోడీ,సిఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఆలూరు నియోజక వర్గంలో వర్షం పడుతున్నా ఉదయం 5గంటల నుండే ఆయా గ్రామాల్లో తెదేపా,జనసేన నాయాకులు,కార్యకర్తలు,సచివాలయ ఉద్యోగులు పెన్షన్‌దారుల ఇంటికి వెళ్లి పెన్షన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.



# రూ.11.45 లక్షల పురుగు మందుల అమ్మకాలు నిలుపుదల

**వెలుగోడు, ఆగష్టు 31, ప్రభాతవార్తః** వెలుగోడులో ఉన్న జూవారి హాబ్ లిమిటెడ్ జైకిసాన్ నందు వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు. యూనివర్శల్ అగ్రో కెమికల్ ఇండస్ట్రీస్ వారి కాలపరిమితి అయిపోయిన ఉత్పత్తులు రూ.11.45 లక్షలు విలువ చేసే మందుల సా ్టక్‌ను నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వ ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు యూనివర్శల్ అగ్రోకెమికల్ ఇండస్ట్రీస్ కంపెనీ వారి మందులు ఏ దుకాణంలో కొనరాదని రైతులకు సూచించారు. పురుగుమందుల చట్టం 1968 ప్రకారం ఆ కంపెనీ ఉత్పత్తులను నిషేదించడమైందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఏఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, వెంకట శివ పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఆలూరు,ఆగస్టు 31,ప్రభాతవార్త :** భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆలూరు టిడిపి ఇంచార్ ్జ వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఏపిలో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్ష సూచనలు ఉన్న తరుణంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండ చూడాలని అధికారులకు తెలియజేశారు.



# ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి



**కొత్తపల్లి, ఆగష్టు 31, ప్రభాతవార్తః** కుండపోత వర్షానికి మండలంలోని ఎం లింగాపురం, శివపురం గ్రామాల మధ్య వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్న ఎద్దులేరు వాగు వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆత్మకూరు డీఎస్పీ రామాంజనేయ సిబ్బందికి సూచించారు. ఆయన శనివారం సాయంత్రం సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి కలిసి శివపురం ఎద్దులేరు వాగు ఉధృతిని పరిశీలించి వాహనాల రాకపోకలను వివరించాలని సిబ్బందికి సూచించారు. ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర ్యలు చేపట్టాలని సూచించారు. వాహనదారులు ఆటోలలో వచ్చే ప్రయాణికులు పగటి పూట కానీ, రాత్రి వేళ గానీ వాగు దాటే ందుకు ప్రయత్నించవద్దని చెప్పారు వాగు ప్రవాహం ప్రమాదకరంగా ఉంది. ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిస్తు ఉండాలని సిబ్బందికి సూచించారు. వీరితో పాటు ఏఎస్ఐ బాబాఫకృద్దిన్, శివపురం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**నంద్యాల,ఆగష్టు 31,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉండే అవకాశం ఉందని జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం ఓర్వకల్లు పర్యటన రద్దు చేసుకొని కురుస్తున్న భారీ వర్షాలపై సిఎస్,డిజీపి,మంత్రులుజిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సహా ఆయాశాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సి.యం.సమీక్షించారు. ఇరిగేషన్‌శశాఖ, రెవెన్యూ శాఖ సమన్వయంతో చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని,పట్టణ ప్రాంత్లో రోడ్లపై భారీస్థాయిలో నీరు చేరి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని వీటిపై ప్రత్యేక పెట్టి పరిస్థితికి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వర్షాలు, వరదల కారణంగా తాగునీరు, ఆహారం కలుషితం అయ్యే అవకాశం ఎక్కువ ఉంది దీనిపై దృష్టి పెట్టాలని, అల్లూరి జిల్లాలో కలుషిత ఆహారం ఘటనపై సీరియస్‌గా తీసుకొని భాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలి, ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, వాగులు దాటేందుకు ప్రజలను అనుమతించవద్దని ఈ విషయంలో కఠినంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాలు కారణంగా పించన్ల పంపిణిని మరో రోజులు పొడిగించారు. విజయవాడలో కొండచరియలు విరిగిఇంటిపై పడిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని సి.యం.ప్రకటించారు.

# భారీ గుంతలు... పొంచి ఉన్న ప్రమాదం...

**- పట్టించుకునేది ఎవరు... పాలకులా అధికారులా....?**

**ఆదోనిలీగల్, ఆగస్టు31, ప్రభాతవార్త;** డివిజన్ కేంద్రమైన ఆదోనిలో దాదాపు 3 లక్షల జనాభా ఉంది. ఈ ప్రాంతం ప్రధాన పట్టణంగా ఉన్నా కూడా అభివృద్ధికి నోచుకోలేక అరకొర వసతులతో కొట్టుమిట్టాడుతుంది. ప్రస్తుతం ఇరుకుగా ఉన్న ప్రధాన రహదారుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతూ ప్రయాణించాల్సిన పరిస్థితి. ప్రస్తుతం ప్రధాన రోడ్లలో ఎక్కడబడితే అక్కడ భారీగుంతలు విచ్చలవిడిగా తవ్వి, ఎయిర్‌టెల్ టవర్ పేర్లతో కాలయాపన చేస్తున్నారు. గుంలు తవ్వి నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆ గుంతుల పూడ్చిన దాఖలాలు లేవు. ఆ గుంతల్లో అనేకమంది ప్రజలు వాహనదారులు ప్రమాదవశాత్తు పడి గాయాలపాలైన ఘటనలు కూడా ఉన్నాయి. ఏదేమైనా ఈ గుంతలు తవ్వడానికి అనుమతులు ఇచ్చినా తక్షణమే పనులు పూర్తి చేసి దానిని మూసి వేయాల్సిన బాధ్యత సంబంధిత మున్సిపాలిటీ అధికారులపై, పాలకులపై ఉంది. ఇప్పటికే ప్రమాదాలు చాలా జరిగాయి. ఈ ప్రమాదాలు ఎలా జరిగాయి ఎప్పుడు జరిగాయి ఎలా జరిగాయి అన్న విషయాలు ఏ అధికారులకు, పాలకులకు పట్టలేదు. ఇప్పటికైనా ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడాల్సిన అవసరం పాలకులు, అధికారులపై ఉంది. ప్రమాదాలు జరిగాక, ప్రాణాలు పోయాక జాగ్రత్త పడే కంటే ముందుగానే అప్రమత్తంగా ఉండడం మంచిదని ప్రజలు పేర్కొంటున్నారు.



# ప్రశంసల మధ్య పదవీ విరమణ వీడ్కోలు



**మద్దికెర, ఆగస్టు 31,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలో ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్నటువంటి నరసింహమూర్తి శనివారం పదవీ విరమణ పొందారు. స్థానిక డిపిఎపి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన పదవీ విమరణ వీడ్కోలు సభలో పలువురు ప్రశంసిస్తూ ఎంపిడిఓగా గతంలో ఏ అధికారి చేయని విధంగా మండల అభివృద్ధి కోసం పాటుపడి మండలాన్ని ప్రభుత్వ సహాయ,సహకారాలతో మండలాలు ఢిల్లీకి తెలిసే విధంగా ఉత్తమ మండలంగా రూపొందించి అవార్డులు తీసుకుని రావడం జరిగిందని పలువురు ప్రశంసించారు. జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, ఎంపిపి అనిత,సర్పంచ్ బండారు సుహాసిని,మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి,మల్లికార్జునయాదవ్,మండల పరిషత్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చేయిచేయి కలిపి తోటి విద్యార్థికి ఆర్థిక చేయూత..!




**ఆలూరు,ఆగస్టు 31,ప్రభాతవార్త**

చేయిచేయి కలిపి తోటి విద్యార్థికి ఆర్థిక చేయూతను విద్యార్థులు అందచేశారు. ఆలూరు మండల పరిధిలోని అరికెర గ్రామ సమీపంలో ఉన్న అరికెర డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న చంద్రశేఖర్ అనే విద్యార్థి తండ్రి సిద్దప్ప గుండెపోటుతో మృతిచెందారు. విద్యార్థి పాఠశాలలో విద్యనభ్యసించడానికి ఆర్ ్థిక స్థోమత లేక విద్యను మధ్యలోనే ఆపేద్దామనుకునే సమయంలో తోటి విద్యార్థులు తండ్రి లేకున్నా స్నేహితులు మేమున్నామంటూ చేయిచేయి కలిపి రూ.5,500లు విద్యార్థి చంద్రశేఖర్‌కు ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో అందచేశారు. అలాగే ఉపాధ్యాయులు నరసింహులు కూడా తమకు తోచిన సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్నేహాభావం కలిగి ఉండడం చాలా సంతోషకరమన్నారు. ప్రతిఒక్కరు స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తోటివిద్యార్థి చంద్రశేఖర్‌కు విద్యార్థులు అండగా నిలవడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.

# రేపు వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం

**నంద్యాల టెక్కె, 31 ఆగష్టు, ప్రభాతవార్త:** నంద్యాల మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించే వినాయక చవితి పండుగ ఉత్సవాల ఏర్పాట్లపై నంద్యాల ఎంపీడీఓ కార్యాలయంలో 2వ తేది సోమవారం మధ్యాహ్నం 3.30గంటలకు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ సుగుణ శ్రీ తెలిపారు. ఈ సమావేశంలో వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలతోపాటు విగ్రహాల మండపాలు, నిమజ్జన ఘాట్‌ల వద్ద పారిశుద్ధ్య ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, విద్యుత్తు దీపాల అలంకరణ, వైద్య సదుపాయాలు, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు ఆమె తెలిపారు. ఈసమావేశానికి మండల తహశీల్దారుతో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది హాజరవుతారని ఎంపీడీఓ తెలిపారు.



# గ్రామ సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం

**- టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి**



**సూగూరు(మంత్రాలయం),ఆగస్టు 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామాంలో నెలకొన్న అన్నిరకాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.శనివారం ఎన్‌టిఆర్ భరోసా పథకంలో భాగంగా సూగూరు గ్రామంలో పింఛన్ నగదును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో ఒకరోజు ముందే పింఛన్ నగదు పంపిణీ చేయడం చాలా గర్వకారణమన్నారు.ఇది కేవలం సిఎం చంద్రబాబుతోనే సాధ్యమయ్యిందన్నారు.కావున ఏపి రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేసత్తా కేవలం చంద్రబాబుకే ఉందన్నారు.మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలోనే ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య,చావడి వెంకటేష్,భాస్కర్‌రెడ్డి,గర్జి ఇజ్రాయేలు,గర్జి నాగరాజు, నరసింహులు,శేఖర్,గోపాల్,చిన్న హనుమంతు,ఈరన్న,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ సాధనకై చలో కలెక్టరేట్..!

**పెద్దకడుబూరు,ఆగస్టు 31,ప్రభాతవార్త**

పాత పెన్షన్ విధానం సాధనమే లక్ష్యంగా రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్‌టియు ఆద్వర్యంలో సెప్టెంబరు 1న నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో సెప్టెంబరు 2024తర్వాత నియమింపబడిన ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం స్థానంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలు చేశారన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు దీనిని వ్యతిరేకించి రద్దు కోసం అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. కేం ద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతనంగా ప్రతిపాదించిన ఏకీకృత పెన్షన్ విధానం(యుపిఎస్) మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గ్యారెంటీ పెన్షన్ విధానం(జిపిఎస్)లకు వ్యతిరేకంగా కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానం(ఓపిఎస్) సాధనే లక్ష్యంగా సెప్టెంబరు 1న కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రజలందరు సహకరించాలి

**ఆదోని రూరల్,ఆగస్టు 31,ప్రభాతవార్త**

కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రజలందరు సహకరించాలని డాక్టర్ షెహనాజ్ బేగం అన్నారు. శనివారం పట్టణంలోని అరుణ్‌జ్యోతినగర్ యుపిహెచ్‌సి నందు కుష్టువ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టువ్యాధి మొదట చర్మంపై స్పర్శలేని మచ్చలు,చెవులపై బొడిపెలు,చేతులకు, పాదాలకు తిమ్మిర్లు వచ్చిన వెంటనే ఆ ఏరియా ఆశా కార్యకర్త ద్వారా దగ్గరలోని ఆసుపత్రి వైద్యుల వద్ద చూపించుకోవాలన్నారు. ఎండిటి మందులు వాడి అంగవైకల్యంను నివారించవచ్చని తెలిపారు. అలాగే కుష్ట వ్యాధికి వ్యాక్సిన్ లేదని, లక్షణాలు కనిపించిన వెంటనే మందులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ సీతారాముడు, సూపర్‌వైజర్ అరుణ,మేరీ,సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు స్వచ్ఛమైన నీటినే సరఫరా చేయాలి

**మాలపల్లి(మంత్రాలయం),ఆగస్టు 31,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న వాటర్‌ప్లాంట్‌ల ద్వారా స్వచ్ఛమైన తాగునీటినే సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప అన్నారు.శనివారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ వాటర్‌ప్లాంట్‌ల ద్వారా సరఫరా చేసే తాగునీటిలో తగిన మోతాదులో క్లోరిన్ ఉండాలన్నారు.ఈ నీటిలో ఈకలి బ్యాక్టీరియా లేదని తేలిన తరువాతే తాగుటీనీటిని సరఫరా చేయాలన్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు తాగునీరు ఉందాలేదా తదితర వివరాలు అధికారులతో పరిశీలించిన తరువాతే నీటిని సరఫరా చేయాలన్నారు.వాటర్‌ప్లాంట్ యజమానులు ప్రభుత్వ నిబంధ నలు తప్పకుండా పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వీరివెంట టిడిపి నాయకులు చావడి వెంకటేష్,విఆర్‌ఓ రాజు తదితరులు ఉన్నారు.



# కోడికూయక ముందే 92 శాతం పెన్షన్ల పంపిణి

**వెలుగోడు, ఆగష్టు 31, ప్రభాతవార్తః** వెలుగోడు మండలంలో కోడి కూయకముందే తెల్లవారు జాము 5 గంటలకే 92 శాతం పెన్షన్లు పంపిణి చేసినట్లు ఎంపీడిఓ అమానుల్లా శనివారం తెలిపారు. మండలంలో 6,531 పెన్షన్లు ఉండగా తెల్లవారు జామున 5 గంటలకు 6,049 పెన్షన్లు పంపిణి చేసినట్లు పేర్కొన్నారు. రూ.2.77 కోట్లకు గాను, రూ.2.57 కోట్లను పంపిణి చేయడం జరిగిందని వివరించారు. ప్రభుత ్వ ఉద్యోగులు పెన్షన్ దారుల ఇంటికి వెళ్లి భారీవర్షాలుపడుతున ్న లెక్కచేయకుండా పెన్షన్ల పంపిణి వేగవంతం చేయడంలో తనదైన ముద్ర ముఖ ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందని మైనార్టీ నాయకులు మోమిన్ రసూల్ అన్నారు. అర్హులైన నిరుపేదలందరికి సకాలంలో పెన్షన్లు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు.



# ఒకరోజు ముందే అవ్వ,తాతలకు పెన్షన్లు పంపిణీ..

**పెద్దకడుబూరు,ఆగస్టు 31,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీన అవ్వ,తాతలు,వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేస్తుండగా ఈ నెల మాత్రం ఒకరోజు ముందే శనివారం 31వ తేదీన ఉదయం 6గంటలకే సచివాలయ ఉద్యోగులతో కలిసి టిడిపి నాయకులు పెన్షన్లు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరులో టిడిపి సీనియర్ నాయకులు బొగ్గుల ఏసేపు,అంజి,బసలదొడ్డిలో మండల కన్వీనర్ ఈరన్నలు వర్షంలోనే పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన మాట ప్రకారం 1వ తేదీ ఆదివారం కావడంతో 31వ తేదీన వృద్దులకు పెన్షన్లు అందించారన్నారు. దీంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే చిన్నతుంబళం,చిన్నకడుబూరు, నౌలకల్,మేకడోన, ముచ్చిగిరి,గవిగట్టు, పీకలబెట్ట,జాలవాడి,కంబదహాల్,హెచ్ మురవని,హనుమాపురం తదితర గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులతో కలిసి ఆయా గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,ఎంపిఈఓలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు వినాయక మండప నిర్వాహకులతో సమావేశం

**ఆదోని అర్బన్,ఆగస్టు 31,ప్రభాతవార్త :** పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయం ఎదుట గణేష్ ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో నేడు ఆదివారం ధ్వజారోహణ మరియు వినాయక మండల నిర్వాహకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పట్టణ గణేష్ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున ఉత్సవ సమితి సభ్యులందరు తప్పకుండ హాజరు కావాలన్నారు. ముఖ్యఅతిథులుగా ఆదియోగి పంచలింగేశ్వర స్వామి పాల్గొంటారన్నారు.

# గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

**కర్నూలు విద్య, ఆగష్టు 31, ప్రభాతవార్తః** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో గర్ల్స్ బాత్‌రూంలో హిడెన్ కెమెరాలు ఏర్పాటు చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకో వాలని అల్ ఇండియా స్టూ ్డంట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఆర్‌ఎఫ్‌రోడ్డు నందు ధర్నా చేయడం జరిగింది. ఈసంద ర ్భంగా ఐసా రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, జిల్లా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఐసా కమిటీ పిలుపుమేరకు కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల గర్ల్స్ వాష్‌రూంలో హిడెన్ కెమెరాలు ఉన్నాయని వారం రోజుల క్రితం హాస్టల్ విద్యార్థులు యాజమాన్యానికి చెప్పినప్పటికి ఎటువంటి చర్యలు చేపట్టకుండా విచారణ జరపడానికి నెల సమయం కావాలంటే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం సిగ్గుచేటని ఇందులో సీనియర్ విద్యార్థుల ప్రమేయం ఉందా లేదా యాజమాన్యం ప్రమేయం ఉందా అనేది పూర్తిస్థాయిలో విచారణ చేసి ప్రభుత్వం వెంటనే గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించి, కళాశాలను సీజ్ చేయాలని ఇందులో ఎంతస్థాయిలో వున్న వ్యక్తులనైనా కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా స్టూ ్డంట్ అసోసియేషన్‌గా డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి ఘోర సంఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐసా నగర కార్యదర్శి పెద్దయ్య, నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**నందికొట్కూరు,ఆగష్టు 31,ప్రభాతవార్త:** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రధానోపాధ్యాయులు సలీంబాష తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల(కోట)లో జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతు వన సంరక్షణ-మన సంరక్షణ అని చెట్ల పెంపకం వలన అడవులవలన వర్షపాతం అధికం అవుతుందని తద్వారా సాగు, తాగు నీటికి ఇబ్బందులు ఉండవన్నారు. పశు పక్ష్యాదులు నీటి కొరత లేకుండా ఉంటాయని కావున సమాజం పట్ల భాధ్యతతో ప్రతి ఒక్కరు మొక్క నాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనాథ్, ఉపాధ్యాయులు సామ్మ,అరుణా విజయభారతి, లలితమ్మ, సరోజినిదేవి, షంషాద్‌బేగం, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**నందికొట్కూరు,ఆగష్టు 31, ప్రభాతవార్త:**

జిల్లెలపాడు గ్రామానికి చెందిన బోయ నరసింహ్ముడ శుక్రవారం రాత్రి తెలంగాణాకు చెందిన 96 మద్యం బాటిళ్ళను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లుగా బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై తిరుపాలు తెలిపారు. నిందుతుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా 13రోజులు కోర్టు రిమాండ్‌కు ఇచ్చిందని ఆయన తెలిపారు. ఇతనిపై గతంలోను అక్రమ ఇసుక, మద్యం తరలించిన కేసులు ఉన్నాయని ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎవరైన జూదం, మట్కా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన అలాగే అక్రమంగా ఇసుక, మద్యం తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.



